పాఠశాల అభివృద్ధికి కృషి : ముదునూరి

ప్రజాశక్తి - మొగల్తూరు

పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. పేరుపాలెంసౌత్‌లోని కొమ్మూరి సతీష్ మెమోరియల్ పాఠశాల వద్ద మార్గానికి ఆటంకంగా ఉన్న డ్రెయిన్‌పై రూ.28 లక్షలతో నిర్మించిన కల్వర్ట్, రహదారిని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెండో విడత నాడు-నేడు పథకంలో భాగంగా పాఠశాల ఆవరణలో చేపట్టిన అదనపు తరగతి గదులను త్వరగా నిర్మించి వినియోగంలోకి తేవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు ప్రతిభ కనబర్చాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి తిరుమల విజయలక్ష్మి, ఉప సర్పంచి పోతుల రమేష్, జెడ్‌పిటిసి సభ్యులు తిరుమాని బాపూజీ వైస్ ఎంపిపి కాయల సుబ్బారావు పాల్గొన్నారు.

ఎండలు.. తెగుళ్లు..!

వరి పంటపై ఎండాకు తెగులు విజృంభణ
25 రోజులుగా వానజాడ కరువు
వేసవిని తలపిస్తున్న ఎండలు
దిగుబడిపై రైతులు ఆందోళన
మరోపక్క ఎలుకల దాడితో ఉక్కిరిబిక్కిరి
భారంగా పెట్టుబడులు
మెట్టలోనూ సాగునీటికి తప్పని ఇబ్బందులు


వరిపైరును ఆశించిన ఎండాకు తెగులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

వర్షాల్లేక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గడిచిన 25 రోజులుగా రెండు జిల్లాల్లోనూ వానజాడ లేకుండా పోయింది. వేసవి తరహాలో ఎండలు కాస్తుండటంతో జనజీవనం ఇబ్బందులతో పాటు, పంటలపైన తీవ్ర ప్రభావం చూపుతోంది. వర్షాల్లేకపోవడంతో వరిపంటకు తీవ్రనష్టం వాటిల్లుతుందని రైతులు చెబుతున్నారు. ప్రస్తుత ఖరీఫ్‌లో పశ్చిమ, ఏలూరు జిల్లాలో దాదాపు నాలుగు లక్షలకుపైగా ఎకరాల్లో రైతులు వరిసాగు చేపట్టారు. ప్రస్తుతం వరిపైరు పొట్టదశకు చేరుకుంది. తీవ్ర ఎండలకు ఎండాకు తెగులు వరిపంటపై విజృంభిస్తోంది. దీంతో రైతులు కోసైడ్, ప్లాంటోమైసిన్, కాఫర్ ఆక్సిక్లోరైడ్ వంటి పురుగు మందులను పిచికారీ చేస్తున్నారు. పురుమందులకు రూ.వేలకు వేలు ఖర్చవుతుండటంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఎండాకు తెగులు కారణంగా దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని అన్నదాత ఆందోళన చెందుతున్నాడు. ప్రస్తుత దశలో వానాలు కురిస్తే పంటకు బాగుంటుందని, ఈనిక తర్వాత ఎండలు కాస్తే ఉపయోగం ఉంటుందని రైతులు చెబుతున్నారు. ఈఏడాది వర్షాలు సరిగా కురవలేదు. వర్షాకాలం నాలుగునెలల్లో జులై మినహా, జూన్, ఆగస్టు, సెప్టెంబర్ మూడునెలల్లోనూ లోటువర్షపాతం నమోదైంది. వర్షాల్లేకపోవడంతో వరిపంట ఏపుగా పెరగలేదు. ఇప్పుడు తెగుళ్ల చుట్టుముట్టడంతో అన్నదాత తీవ్ర ఆందోళనకు గురవుతున్నాడు. చీడపీడలకు తోడు ఎలుకల దాడితో రైతులు విలవిల్లాడుతున్నాడు. ఎలుకుల వల్ల పంట దిగుబడిపై ప్రభావం చూపనుండటంతో రైతులకు ఏంచేయాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది. ఇదేవిధంగా వాతావరణ పరిస్థితులు ఉంటే దోమపోటు సైతం పెరిగే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. ఈ ఏడాది రైతులు పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టారు. ఇప్పటికే ఎకరాకు రూ.25 వేల వరకూ ఖర్చుచేశారు. మరో రూ.25వేలకుపైగా పెట్టుబడి పెట్టాలని రైతులు చెబుతున్నారు. ఎండల తీవ్రత కారణంగా దిగుబడి తగ్గితే తీవ్ర నష్టంతప్పదని రైతులు గుబులు చెందుతున్నారు. ఖరీఫ్‌లో కనీసంగా ఎకరాకు 40 బస్తాల దిగుబడి వస్తే రైతులు కొంతలో కొంత ఊరటచెందుతారు. దిగుబడి 30 బస్తాలు మాత్రమే వస్తే మాత్రం తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తోంది.

మెట్టప్రాంతంలో సాగునీటి కష్టాలు

ఏలూరు జిల్లాలోని మెట్టప్రాంత రైతులు సాగునీటి కష్టాలతో ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు లేకపోవడంతో సాగునీటికోసం పూర్తిగా బోర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. లోటువర్షపాతం కారణంగా భూగర్భజలాలపై తీవ్ర ప్రభావం పడింది. బోర్ల నుంచి సరిగా నీరు రావడంలేదని రైతులు చెబుతున్నారు. దీనికి తోడు వ్యవసాయానికి ఇచ్చే తొమ్మిది గంటల కరెంటు ఇవ్వకుండా కోతలు పెడుతున్నారు. రోజుకు ఐదారు గంటలే కరెంటు ఇస్తుండటంతో లబోదిబోమంటున్నారు. దీంతో మెట్టప్రాంతంలోనూ వరిపంట ప్రమాదంలో పడింది. దీంతో ఖరీఫ్‌సాగు ఎలా గట్టెక్కుతుందోనన్న భయం అన్నదాతను వెంటాడుతోంది. ముఖ్యంగా కౌలురైతుల పరిస్థితి మరింత అగమ్యగోచరంగా మారింది.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి, ప్రజాప్రతినిధులు, కలెక్టర్

ఇంటి ముంగింటకే విద్య, వైద్యం

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - తణుకు రూరల్

ఇళ్లు, విద్య, వైద్యం ప్రజల ముంగిటకే చేర్చిన గొప్ప ప్రభుత్వాన్ని ప్రజలు ఎల్లప్పుడూ ఆశీర్వదించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. గురువారం తణుకు మండలం దువ్వ గ్రామంలో జగనన్న లేఅవుట్‌లో గృహోత్సవాల కార్యక్రమానికి మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ జగనన్న కాలనీ లేఅవుట్ ముఖద్వారం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎంఎల్‌సి వంకా రవీంద్రనాథ్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రాంభించారు. అనంతరం ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ ప్రజల ఆర్థిక అవసరాలను గుర్తించి అన్ని విధాలా సాయం చేసేందుకు ముఖ్యమంత్రి ఎంతగానో పాటుపడుతున్నారన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు కోట్ల రూపాయలతో భూసేకరణ చేయడంతో పాటు, పెద్ద ఎత్తున ఇంటి నిర్మాణాలను చేసి నేడు ప్రజలకు అందజేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. పేద పిల్లలు విద్యకు దూరం కాకుండా మంచి విద్యనభ్యసించేందుకు రూ.67 వేల కోట్లను విద్యకు కేటాయించినట్లు తెలిపారు. తణుకు మండలంలో నాలుగేళ్లలో రూ.197 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.47 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. ప్రతిపక్ష నాయకుడు దోచుకోవడం తప్ప ప్రజలకు ఖర్చు చేసిందేమీ లేదన్నారు. నేడు అవినీతి కేసులో జైలు పాలయ్యారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ ప్రజలకు మంచి భవిష్యత్తు ఇచ్చారన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నామని, ఈ వాతావరణానికి ముఖ్యమంత్రి కారణమని తెలిపారు. జిల్లాలో 28 వేల వరకూ గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోవడం జరిగిందనీ, నేడు దువ్వలో పూర్తయిన 250 గృహాలను ప్రారంభించుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. జిల్లాలో 1.05 లక్షల మందికి ఇళ్ల పట్టాలు అందజేశామన్నారు. జిల్లాలో 71 వేల గృహాలను చేస్తే సుమారు 28 వేల గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ఎంఎల్‌సి వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ దువ్వ గ్రామ ప్రజలకు హైవే పక్కనే ఖరీదైన స్థలం మంజూరు చేసి ఇల్లు నిర్మించి ఇవ్వడం సంతోషించదగ్గ విషయమన్నారు. విద్య, ఆరోగ్యానికి ఎక్కువ ప్రాధాన్యతిచ్చి పేదవారికి ముఖ్యమంత్రి వెన్నుదన్నుగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెసి ఎస్.రామ్‌సుందర్ రెడ్డి, ఆర్‌డిఒ కె.చెన్నయ్య, గృహ నిర్మాణ శాఖ పీడీ ఆర్‌సి.ఆనంద కుమార్, ఇఇ బి.వెంకటరమణ, ప్రత్యేకాధికారి పి.శ్రీనివాసరావు, తహశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజల వద్దకే ఆరోగ్య సురక్ష

తణుకు: ప్రజల వద్దకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా సిఎం జగన్ కృషి చేస్తున్నారని తెలిపారు. వైసిపి అధికారంలోకొచ్చాక ప్రజల వద్దకే అన్ని సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్న ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో మెడికల్ క్యాంపులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కేంద్రాలకు ప్రజలు వచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వాలంటీర్లు, మెడికల్ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య డేటాను సేకరించాలన్నారు. మెడికల్ క్యాంపులో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులివ్వడం జరుగుతుందన్నారు. వైద్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఇతర ఆస్పత్రులకు పంపిస్తామన్నారు. అనంతరం మంత్రితోపాటు కలెక్టర్, జెసి మెడికల్ క్యాంపులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి వంకా రవీంద్రనాథ్, జెసి ఎస్. రామసుందర్ రెడ్డి, ఆర్‌డిఒ కె.చెన్నయ్య, ప్రత్యేకాధికారి కె.శ్రీనివాస్, ఎంపిడిఒ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

ఎంఎల్‌సి షేక్ సాబ్జీ

ప్రజాశక్తి - కాళ్ల

ఉపాధ్యాయుల సమస్యలను పోరాటాల ద్వారానే పరిష్కరించుకోగలమని ఎంఎల్‌సి షేక్ సాబ్జీ అన్నారు. కోపల్లె హైస్కూల్లో యుటిఎఫ్ మండల కౌన్సిల్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి యుటిఎఫ్ మండల అధ్యక్షులు బిఆర్ఎం.కోటేశ్వరస్వామి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఎల్‌ఎ షేక్ సాబ్జీ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కోసం యుటిఎఫ్ రాజీలేని పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ పటిష్టతకు, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం అహర్నిశలూ కృషి చేసేది ఒక్క యుటిఎఫ్ మాత్రమేనని తెలిపారు. జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామరాజు మాట్లాడుతూ సంఘం పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ స్పందించి హాజరై ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెలను సాధించుకోవాలన్నారు. ఎన్నికల అధికారి సిహెచ్.పట్టాభిరామయ్య, కె.సాయిరాం ఆధ్వర్యంలో యుటిఎఫ్ మండల శాఖ ఎన్నిక ఏకగ్రీవంగా నిర్వహించారు. గౌరవాధ్యక్షులుగా కె.సత్యనారాయణ, అధ్యక్షులుగా బి.రాజమౌళి కోటేశ్వరస్వామి, సహాధ్యక్షులుగా పి.ప్రభుదాస్, మహిళా సహాధ్యక్షురాలుగా డి.కనకదుర్గ, ప్రధాన కార్యదర్శిగా ఎం.శంకర్రావు, కోశాధికారిగా వివిఆర్‌కె.రవికుమార్ రాజు, ఆడిటర్‌గా కెవి.అప్పలరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌సి షేక్ సాబ్జీ

పాలకొల్లు రైల్వే స్టేషన్‌ను పరిశీలిస్తున్న డిఆర్‌ఎం

హుబ్లీ రైలును నరసాపురం వరకూ పొడిగించాలి

రైల్వే డిఆర్‌ఎం నరేంద్ర ఆనంద్ పాటిల్‌కు వినతి

ప్రజాశక్తి - పాలకొల్లు

విజయవాడ నుంచి హుబ్లీ వెళ్తున్న రైలును నరసాపురం వరకూ పొడిగించాలని, నరసాపురం నుంచి వారణాసికి నేరుగా రైలు ఏర్పాటు చేయాలని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ జోన్ డిఆర్‌ఎం నరేంద్ర ఆనంద్ పాటిల్‌ను పలువురు కోరారు. నరేంద్ర ఆనంద్ పాటిల్ గురువారం జిల్లాలోని పలు రైల్వే స్టేషన్ల పరిశీలనలో భాగంగా పాలకొల్లు రైల్వేస్టేషన్‌కు విచ్చేశారు. ఆయనకు డిఆర్ యుసిసి మెంబర్ జక్కంపూడి కుమార్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపి ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. నరసాపురం నుంచి వైజాగ్ వెళ్లే రైలు పునరుద్ధరించాలని, శబిలమలకు నరసాపురం నుంచి ప్రత్యేక రైళ్లు నడపాలని కోరారు. రైల్వే స్టేషన్ దక్షిణం వైపు రోడ్ పునరుద్ధరించాలని, స్టేషన్‌లో 2వ ఫ్లాట్‌ఫాంకు వెళ్లేందుకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని కోరారు. ఇప్పటికే పలు అంశాలు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి డిఆర్‌ఎం హామీ ఇచ్చారని తెలిపారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్

పేరుపాలెం బీచ్ వద్ద అక్రమ నిర్మాణాలు

ఫిషరీస్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి తెడ్డు శంకరరావు

ప్రజాశక్తి - మొగల్తూరు

పేరుపాలెంబీచ్‌లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలన్నీ అక్రమమైనవని ఫిషరీస్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి తెడ్డు శంకరరావు విమర్శించారు. స్థానిక మత్స్యకార నాయకులతో కలిసి ఆయన గురువారం సముద్ర తీర ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సముద్ర తీరంలో సున్నితమైన ప్రాంతాల్లో అభివృద్ధి నిషేధమని, శాశ్వత కట్టడాలు జరగకూడదనే నిబంధనలు ఉన్నాయని తెలిపారు. అయినప్పటికీ రిసార్ట్స్ పేరుతో మత్స్యకారులు అనుభవించే భూమిని స్వాధీనం చేసుకున్నారని ఆయన విమర్శించారు. తీరాన్ని నమ్ముకుని మత్స్యకారులు కొబ్బరి, సరుగుడు వంటి తోటలు పెంచుకుని జీవిస్తున్నారని, పంటల ఫలసాయం చేతికందొచ్చే సమయంలో అధికారులు పోలీస్ బందోబస్త్‌తో తోటలు నరికేసి మత్స్యకారులు జీవనభృతి కోల్పోయేలా చేస్తున్నారన్నారు. తీరం వెంబడి చెట్లు పెంచడం వల్ల సునామీ వంటి విపత్తులను ఎదుర్కోవడంతో పాటు వాతావరణ పరిస్థితులు మెరుగుపడతాయన్నారు. సహజ సిద్ధమైన ప్రాంతంలో హోటల్స్, రిసార్ట్స్ నిర్మించాలంటే సిఆర్‌ఆర్, కేంద్ర అటవీశాఖల అనుమతి ఉండాలన్నారు. వైసిపి ప్రభుత్వం రుషికొండ తవ్వకాలు చేస్తున్న సమయంలో తమవంతుగా కోర్టులను ఆశ్రయించి తవ్వకాలు నిలుపుదల చేయించామన్నారు. మత్స్యకారులకు ఎక్కడ అన్యాయం జరుగుతున్నా తాము పోరాటం చేస్తామన్నారు. ఆయన వెంట మత్స్యకార సంఘం నాయకులు తిరుమాని శ్రీను, పెనుబోతు దుర్గారావు, పలువురు మత్స్యకారులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలు చెప్పేవన్నీ అబద్ధాలే

ఎంఎల్‌సి కె.శ్రీనివాస్

ప్రజాశక్తి - పాలకోడేరు

ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లు అని, ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని, వారు చెప్పేవన్నీ అబద్ధాలేనని ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్ అన్నారు. కొండేపూడిలో ఎంపిపి భూపతిరాజు సత్య నారాయణరాజు (చంటి రాజు) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపిపి చంటిరాజు, కొండెపూడి, వేంద్ర అగ్రహారాల సర్పంచులు చింతపల్లి వెంకట సత్యనారాయణ (చిన్న) కడలి విజయలక్ష్మితో కలిసి ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి జరగడం లేదని ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రతి నియోజకవర్గంలో రూ.15 వందల కోట్ల నుంచి రూ.2 వేల ఓట్ల వరకూ సంక్షేమం, అభివృద్ధికి ఖర్చు చేసినట్లు తెలిపారు. చంద్రబాబు పవన్‌కళ్యాణ్ చెప్పే అబద్ధాలు నమ్మొద్దన్నారు. పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకుని ముఖ్యమంత్రి జగన్ పాలన సాగిస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీకి అండగా ఉండి పివిఎల్ నరసింహరాజును ఎంఎల్‌ఎగా గెలిపించాలన్నారు. ఎంపిపి చంటిరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూపతిరాజు వంశీకృష్ణంరాజు, బోల్ల శ్రీనివాస్, వెంద్ర సర్పంచి కడలి నాగేశ్వరి, ఎఎంసి వైస్ చైర్మన్ రాజా నరేంద్రకుమార్, ఎంపిడిఒ మురళీ గంగాధరరావు, తహశీల్దార్ షేక్ హుస్సేన్, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి పోలయ్య, నాయకులు బి.రాంబాబు, కటిక శ్రీదేవి, సోడదాశి నరేష్, లక్ష్మీతులసి, పాల శ్రీను, కొండలరావు, చింతపల్లి వెంకటేశ్వరరావు, రామకృష్ణ, సత్యనారాయణ, వేణు, రమణ, నాగరాజు, శ్రీను పాల్గొన్నారు.

కాపులకు చంద్రబాబు చేసిందేమీలేదు

ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

మాట్లాడుతున్న కొట్టు సత్యనారాయణ

చంద్రబాబు నాయుడు కాపు సామాజిక వర్గానికి చేసిందేమైనా ఉందా అని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక మదర్‌వన్నిని హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో కాపు నేస్తం కార్యక్రమంపై భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. చంద్రబాబు నాయుడు కాపు సామాజిక వర్గానికి చేసిన మేలు ఏమైనా ఉందా ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ఏ పథకం అందకుండా ఒక్కరూ కూడా లేరన్నారు. సంవత్సరానికి 5 వేల కోట్లు ఇస్తానని కాపులను చంద్రబాబు మోసం చేశాడన్నారు. కాపులను అణగదొక్కేందుకు ముద్రగడ కుటుంబాన్ని నానా హింసలకు గురిచేసి, రైలుకు నిప్పు పెట్టించి కాపులపై దొంగ కేసులు పెట్టించిన ఘనత చంద్రబాబుదేనన్నారు. డబ్బులు సంపాదించడం తప్ప వేరే ఆలోచన లేని వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. తాడేపల్లిగూడెంలో మల్టీ స్పెషాలిటీ చిల్డ్రన్ హాస్పిటల్ నిర్మాణం కోసం త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయబోతున్నామన్నారు. స్థానిక టిడిపి నేతలకు నోరు తెరిస్తే బూతులు తప్ప ఏమీ రావన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఎన్నికల్లోపు రోడ్లు, డ్రెయినేజీలు పూర్తి చేసి ప్రజల దగ్గరకు ఓట్లు అడిగేందుకు వస్తానన్నారు. తాడేపల్లిగూడెంలో యువత కోసం త్వరలోనే క్రికెట్ స్టేడియం నిర్మాణం చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శామ్యూల్, కర్రి.భాస్కరరావు, కె.ధర్మరాజు, గుండుబోగుల నాగు, ముప్పిడి సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి సమగ్ర చట్టం చేయాలి

ప్రజాశక్తి - తణుకు రూరల్

వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర చట్టం తేవాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ల చిన వీరభద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి సంక్షేమం అమలు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇరగవరం మండలం రేలంగి పంచాయతీ పరిధిలో ఇందిరానగర్ సచివాలయ కార్యదర్శి కె.సౌందర్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ రక్తం చిందించి దేశ ప్రజలకు అన్నం పెడుతున్న కూలీలకు ఉపాధి పనుల్లో కల్పించాల్సిన సౌకర్యాలను మోడీ ప్రభుత్వం ఒక్కొక్కటిగా తొలగిస్తోందని విమర్శించారు. చట్ట ప్రకారం వేసవిలో కూలీలకు చెల్లించే వేతనంతో పాటు 30 శాతం అలవెన్స్ చెల్లించాలని, అయితే మజ్జిగ, తాగునీరు, పరుగు తదితర పరికరాలకు మేట్లకు పారితోషకం కింద చెల్లించాల్సిన సొమ్ము కూడా చెల్లించకుండా కోత పెట్టిందని విమర్శించారు. కేంద్రం బడ్జెట్లో ఉపాధి హామీకి రెండు లక్షల నలభై వేల కోట్ల రూపాయలు కేటాయించి పని అడిగిన ప్రతి కుటుంబానికీ 200 రోజులు పని కలిగించి పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.600 కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లిందరపత్తి సత్యనారాయణ, గంట పెద్దలక్ష్మి, ఎం.మరియమ్మ, జి.నరేష్. ఎస్.శాంతకుమారి, జి.ఆశాజ్యోతి పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా

ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

ప్రజాశక్తి - నరసాపురం రూరల్

శిబిరాన్ని ప్రారంభిస్తున్న ముదునూరి ప్రసాదరాజు

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల్లో పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని చామకూరిపాలెం గ్రామ సచివాలయం వద్ద గురువారం జరిగిన జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు సందర్శించారు. పేదలకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరాల ఏర్పాటుపై ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. గ్రామాల్లోని అన్ని కుటుంబాల వద్దకూ ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు వెళ్లి ఇంటింటా సర్వేచేసి ఆరోగ్య సమస్యలు ఉన్న వారిని గుర్తించి టోకెన్లు ఇస్తున్నట్లు తెలిపారు. చామకూరిపాలెంలో 1,224 కుటుంబాలకు 3,500 మంది జనాభా ఉండగా అందరినీ కలిసి 735 మందికి వైద్య పరీక్షల నిమిత్తం టోకెన్లు ఇచ్చినట్లు తెలిపారు. 45 రోజుల పాటు ఈ ప్రక్రియ నిరంతరం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ముందుగా గ్రామంలో రూ.6 లక్షల మండల పరిషత్ నిధులతో అభివృద్ధి చేసిన ఎంపియుపి స్కూల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్‌పిటిసి సభ్యులు బొక్కా రాధాకృష్ణ, వైస్ ఎంపిపి ఉంగరాల రమేష్ నాయుడు, సర్పంచి బొక్కా రామస్వామి, ఎంపిటిసి మల్లుల సత్యనారాయణ, మైలాబత్తుల శ్రీను, చిన్నమిల్లి చందు, గుంపుల రత్నరాజు, కడలి శ్రీను, తిరుమాని కృష్ణంరాజు, బి.వెంకటేశ్వరరావు, బెల్లంకొండ చందు, బెల్లంకొండ ఏసు, కౌరు రాంబాబు, త్రివేణి, వెంకటేశ్వరరావు, మహిళా సమైక్య ప్రెసిడెంట్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని భీమవరం పోస్టల్ అసిస్టెంట్ డివిజనల్ సూపరింటెండెంట్ అల్లు సురేష్ అన్నారు. స్వచ్ఛతా హి కార్యక్రమంలో భాగస్వాములుగా ఉంటూ తపాల శాఖలో పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. బుధవారం శ్రీవిజ్ఞానవేదిక, భీమవరం తపాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తపాల వారోత్సవాల్లో భాగంగా ప్రాంగణాన్ని శుభ్రం చేసి మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. హెడ్ పోస్ట్‌మాస్టర్ ఎవిఎస్.ఆదర్శులు మాట్లాడుతూ వాతావరణ కాలుష్య రహిత సమాజం కోసం అందరూ పాటు పడాలని, ప్రతి పోస్టల్ శాఖ చిత్తశుద్ధితో మొక్కలను నాటుతూ పర్యావరణాన్ని కాపాడుతున్నారన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడారు.

ఛాంబర్స్ కళాశాలలో నామట్టి - నాదేశం

ప్రజాశక్తి - పాలకొల్లు

స్థానిక ఛాంబర్స్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నామట్టి - నాదేశం కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వి.సామ్యూల్, టి.రాధామాధవి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ తమ ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన మట్టిని కళాశాల ప్రాంగణంలో కలశంను అలంకరించి మట్టికి నివాళి.

గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి : పివిఎల్

ప్రజాశక్తి - ఉండి

గ్రామాభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని డిసిసిబి చైర్మన్ పివిఎల్.నరసింహరాజు అన్నారు. మండలంలోని పాందువ్వలో రెండోరోజు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న పివిఎల్.నరసింహరాజు మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధి కోసం సిఎం జగన్ ప్రత్యేక దృష్టి సారించారన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

అన్నదానం చేస్తున్న యుగంధర్, విజయలక్ష్మి

భీమవరం ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా కోడే వీరమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో జడ్డు బ్రహ్మాజీ వృద్ధుల ఆశ్రమంలో వంద మందికి గురువారం భోజనం అందించారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు కోడే యుగంధర్, సోమేశ్వర స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ కోడే విజయలక్ష్మి మాట్లాడుతూ మూడు రోజులపాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వృద్ధులకు, పేదలకు దుప్పట్లు, రగ్గులు, నూతన వస్త్రాలు, సోమేశ్వర స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామన్నారు. 400 మందికి చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో అభిమానులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పేరిచర్ల సత్యనారాయణరాజు, గంటా సుందర్‌కుమార్, గాదిరాజు రామరాజు, స్వామి, శ్రీను, రవి, బొత్స ధర్మ, బుద్ధరాజు రామకృష్ణవర్మ పాల్గొన్నారు.

రైళ్లు పునరుద్ధరించాలని వినతి

భీమవరం రూరల్ : కొత్త, పాత రైళ్లను పునరుద్ధరించాలని కోరుతూ దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజనల్ మేనేజర్ నరేంద్ర పటేల్‌కు శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి గురువారం వినతిపత్రం అందించారు. భీమవరం లోని జంక్షన్ టౌన్ రైల్వే స్టేషన్‌ను గురువారం నరేంద్రపటేల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు రంగసాయి విశాఖపట్నం నుంచి కాశీ వెళ్లే రైలును నరసాపురం మీదుగా కాశీకి నడపాలని, భీమవరం నుంచి బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌లను నడపాలని, అమరావతి ఎక్స్‌ప్రెస్ ప్రారంభమైందని, రైలు నడవడం లేదని, ఈ కాశీ ఎక్స్‌ప్రెస్‌ను రెండు రోజులకోసారి నడపాలని కోరుతూ వినతిపత్రం అందించారు.

20 నుంచి ప్రజా రక్షణ భేరి

తణుకు రూరల్ : ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి నిర్వహించే ప్రజా రక్షణ భేరి బస్సు యాత్రల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతకాయల బాబూరావు కోరారు. స్థానిక అమర వీరుల భవనంలో జరుగుతున్న రాజకీయ శిక్షణా తరగతుల్లో భాగంగా పార్టీ కార్యక్రమం బాబూరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, పార్టీ నిర్మాణం పివి.ప్రతాప్ బోధించారు. ఈ సందర్భంగా బాబూరావు, పివి.ప్రతాప్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం బస్సు యాత్ర నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు రంగారావు, మునిస్వామి, వైటి.రామకృష్ణ, ఎస్.రామకృష్ణ, అర్జునమ్మ, గోవిందరాజు, పి.కోటేశ్వరరావు, సత్యనారాయణ, నరసింహరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

లారీ ఢీకొని యువకుడు మృతి

కాళ్ల : భీమవరం నుంచి కలిదిండి వైపు వెళ్తున్న లారీని బైక్ ఢీకొన్న సంఘటనలో ఓ యువకుడు మృతి చెందగా... మరొకరు తీవ్రగాయాలైన సంఘటన సీసలి గ్రామం వద్ద గురువారం చోటుచేసుకుంది. కాళ్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కాళ్ల గ్రామం కొత్తపేటకు చెందిన గుడాల ప్రవీణ్‌కుమార్(23) అక్కడికక్కడే మృతి చెందాడు. ఇదే గ్రామానికి చెందిన పాకెర్ల ప్రసంగికి తీవ్ర గాయాలైంది. ఇద్దరు కలిసి బైక్‌పై వెళ్తున్నారు. భీమవరం నుంచి కలిదిండి వైపు వెళ్తున్న లారీని ఈ క్రమంలో సీసలి బంగాళపేట వద్ద బైక్ లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రవీణ్‌కుమార్ తలకు గాయమవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలైన మరొకరిని భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉచితంగా షుగర్ నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

అన్ని వయసుల వారిని పట్టి పీడిస్తున్న షుగర్ వ్యాధిపై అవగాహన, నియంత్రణ అవసరమని జిల్లా లయన్స్ గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు అన్నారు. స్థానిక ఆర్టీసీ గవర్నర్ (గ్రౌండ్స్)లో జోన్ చైర్పర్సన్ లయన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు ఆధ్వర్యంలో క్లబ్ మార్కెటింగ్ చైర్పర్సన్ గోపికృష్ణ పుట్టినరోజు సందర్భంగా శ్రీ కార్తిక్ సహకారంతో ఉచిత మధుమేహ నిర్ధారణ పరీక్షల శిబిరం ప్రారంభించారు. వాకర్లకు, షటిల్ క్రీడా కారులకు షుగర్ పరీక్షలు జరిపి అనంతరం వారికి హెల్త్ డ్రింక్స్ అందించారు. జిల్లావ్యాప్తంగా మెడికల్ క్యాంపులు లయన్స్ ద్వారా అందరం అభినందనీయమన్నారు. జోన్ చైర్పర్సన్ వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ షుగర్ వ్యాధి నియంత్రణకు వ్యాయామం, నడక తప్పనిసరిగా చేయాలని, ఆహారపు అలవాట్లు మార్పులు చేసుకోవాలన్నారు. వాకర్స్ క్లబ్ డిజి ప్రసాద్ మాట్లాడుతూ వాకర్స్‌కు ప్రోత్సాహం అందించడం, ఆరోగ్య పరిరక్షణకు మెడికల్ క్యాంపులు నిర్వహించడం స్ఫూర్తి దాయకమన్నారు. ఫైర్ సిబ్బంది ప్రాంగణంలో మొక్కలకు నీళ్లు పోసి స్వచ్ఛభారత్ జరిపారు. అనంతరం పదాల జీవన సంధ్య వృద్ధాశ్రమంలో అన్నదానం, లార్డ్స్ ఆఫ్ లైఫ్‌లో ఆహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి రమణయ్య, శ్రీ కార్తిక్, కొండ్ర నరసింహ, అవర్ల ప్రసాద్, లయన్స్, వాకర్స్ క్లబ్ సభ్యులు, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు చదువును ఆహ్లాదకరంగా మలుచుకోవాలి

ప్రజాశక్తి - కాళ్ల

విద్యార్థులు టైం మేనేజ్‌మెంట్‌లో చదువును ఆహ్లాదకరంగా మలుచుకోవాలని భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతిరాజు అన్నారు. కోపల్లె హైస్కూలులో ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్‌సెల్, ఉన్నత భారత అభియాన్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓరియంటేషన్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉన్నత భారత్ అభియాన్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.భువనేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగపతిరాజు మాట్లాడుతూ విద్యార్థులు చదువుకు, ఆటలకు రెండింటికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెవి.మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులను గౌరవిస్తూ తమ గ్రామాల్లో ఉన్నత స్థానానికి ఎదిగిన వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానానికి ఎదిగేందుకు ప్రతిఒక్కరు చదువును ఛాలెంజ్‌గా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి, ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.హైమలక్ష్మి, డాక్టర్ టి.రాంబాబు పాల్గొన్నారు.

ఘనంగా పవిత్రోత్సవాలు

ప్రజాశక్తి - కాళ్ల

కాళ్లకూరులోని స్వయంభూ వెంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో సప్తనది జలాభిషేక పూర్వక పవిత్రోత్సవాల్లో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహాద్రి అప్పలాచార్యులు నరసింహచార్యులు, వేద పండితులు ఫణి కుమార్ శర్మ, వెంకటరమణ అర్చకత్వంలో స్వామి వారికిసప్త నది జలాభిషేక పూర్వక పవిత్రోత్సవాలు నిర్వహించారు. దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు దండు వెంకట కృష్ణంరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు, పెద్ద ఎత్తున యాత్రికులు, గ్రామస్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి మోకా అరుణ్‌కుమార్, సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

తణుకులో జిల్లాస్థాయి త్రో బాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - తణుకు

త్రో బాల్ పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో త్రో బాల్ పోటీలను పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, కలెక్టర్ పి.ప్రశాంతి, జెసి ఎస్.రామసుందర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలలకు చెందిన అండర్-17 త్రో బాల్ సెలక్షన్స్ ఆటల పోటీలు ఇక్కడ జరుగుతాయని తెలిపారు. ఈ పోటీలను క్రీడాకారులు వినియోగించుకుని రాణించాలన్నారు. కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ క్రీడల్లో రాణించిన విద్యార్థులకు భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి వంక రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

వేతనాల పెంపునకు కార్మికులు పోరాడాలి

ప్రజాశక్తి - పాలకొల్లు

వేతనాల పెంపునకు కార్మికులు ఐక్యంగా పోరాడాలని హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.వాసుదేవరావు పిలుపునిచ్చారు. పాలకొల్లు గూడ్స్ షెడ్ లోడింగ్ అండ్ అన్‌లోడింగ్ జట్టు కార్మికుల జనరల్ బాడీ సమావేశం పి.నరసింహరావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో వాసుదేవరావు మాట్లాడారు. గూడ్స్ షెడ్ కార్మికులు సిఐటియులో చేరడాన్ని స్వాగతించారు. కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజరామ్మోహన్‌రాయ్ మాట్లాడుతూ కార్మికులు సమిష్టి నిర్ణయంతో ముందుకు సాగాలన్నారు. తాడేపల్లిగూడెం గూడ్స్ షెడ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కోదండ రామిరెడ్డి, పుల్లారెడ్డి, సిఐటియు పాలకొల్లు నాయకులు జవ్వాది శ్రీనివాసరావు, పురుషోత్తం, ఆశీర్వాదం, రాజకుమార్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి : ఎంఎల్ఎ గ్రంధి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ప్రతి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కొమరాడ గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుమారు రూ.10 లక్షల నిధులతో గొర్లమూడి చర్చి వద్ద నిర్మించే రెండు సీసీ రోడ్లకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సిఎం జగన్ పని చేస్తున్నారన్నారు. గ్రామంలో సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంఎల్ఎ గ్రంధి సందర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు కాండ్రేగుల నరసింహరావు, ఎఎంసి మాజీ ఛైర్మన్ తిరుమాని ఏడుకొండలు, గ్రామ సర్పంచి రాట్నాల రామకృష్ణస్వామి, పార్టీ గ్రామ అధ్యక్షులు బేతాళ సంతోష్, గ్రామ ఉప సర్పంచి రాట్నాల పేరయ్య, ఎంపిటిసి సభ్యులు మైనపు వెంకటేశ్వరరావు, రాట్నాల సత్యనారాయణ, కొప్పర్తి సత్యనారాయణ, సర్పంచులు కోళ్ల బాలకృష్ణ, జల్లా కొండయ్య, నాగిడి నారాయణస్వామి, అనాకోడేరు రవిరాజు, తిరుమాని ధనుంజయ, తోట భోగయ్య, గ్రంధి గోపీ, రాట్నాల నాగేశ్వరరావు, కోమటి రాంబాబు, నామన మహేష్, కాకిలేటి బాసు పాల్గొన్నారు.

ఘనంగా సమాచార హక్కు చట్ట ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

లయన్స్ క్లబ్ జోన్ కార్యాలయంలో సమాచార హక్కు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ హాస్టల్స్ ఛైర్మన్ డాక్టర్ మట్లపూడి సత్యనారాయణ, లయన్స్ జోన్ ఛైర్మన్ నందమూరి రాజేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం వ్యవస్థల్లో పారదర్శకతను, బాధ్యతను పెంచడానికి సహకరిస్తుందన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్‌డిఎస్ కళాశాల అధ్యాపకులు పి.అమూల్యారావు, సత్యనారాయణ, ఎ.సత్యవతి, వి.కుమారి పాల్గొన్నారు.

శిక్షణా శిబిరాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - ఆచంట

సర్టిఫికెట్లు అందిస్తున్న ఎంఇఒ, ప్రిన్సిపల్

యువత శిక్షణ శిబిరాలను వినియోగించుకుని భవిష్యత్తుకు ఉజ్వల బాట వేసుకోవాలని ఎంఇఒ ఎ.ఉషారాణి, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రిన్సిపల్ ఇందుకూరి వెంకట సత్యనారాయణరాజు అన్నారు. ప్రభుత్వ ఐటిఐలో 2021-2023 విద్యా సంవత్సరంలో వివిధ ట్రేడ్లలో శిక్షణ పొంది ఉత్తీర్ణులైన 50 మంది విద్యార్థులకు గురువారం కన్వకేషన్ సర్టిఫికెట్లు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఇఒ ఉషారాణి పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లు, ప్రతి ట్రేడ్‌లో ఫస్ట్ ర్యాంకు వచ్చిన ఎలక్ట్రీషియన్‌లో ఎం.సాయిలక్ష్మణ్ కుమార్, ఆర్అండ్ ఎసి మెకానిక్‌లో వి.సతీష్‌కుమార్, మోటార్ మెకానిక్‌లో కె.వంశీకృష్ణలకు మెమెంటోలు బహూకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సూపరింటెండెంట్ జిఎల్ఎన్.రెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుపై కొనసాగిన నిరసనలు

ప్రజాశక్తి - ఆచంట

ప్రతిపక్ష పార్టీలను భయభ్రాంతులకు గురి చేసి రానున్న ఎన్నికల్లో 175 సీట్లు సాధించాలని సిఎం జగన్ కలలు కంటున్నారని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. చంద్రబాబు అరెస్టుపై నిరసనగా ఆచంట నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్న దీక్షలు గురువారం 30 రోజు కొనసాగాయి. ఈ దీక్షలకు పితాని సత్యనారాయణ సంఘీభావం తెలిపి మాట్లాడారు. రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, జెడ్‌పిటిసి సభ్యులు ఉప్పలపాటి సురేష్‌బాబు, పార్టీ మండల అధ్యక్షులు మీరయ్య, తమ్మినీడి ప్రసాద్, బీరా నరసింహమూర్తి, ముత్యాల వెంకటేశ్వరరావు, అల్లం సూరిప్రకాష్‌రావు, బండి వరప్రసాద్, రాజేష్, మురళి పాల్గొన్నారు.

పాలకొల్లు : చంద్రబాబు అరెస్టుపై నిరసనగా పాలకొల్లు గాంధీ బొమ్మ సెంటర్ వద్ద టిడిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు గురువారం 30వ రోజుకు చేరాయి. ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు, మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్ సారథ్యంలో యువత నల్ల జెండాలతో మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు.

మొగల్తూరు : మండలంలోని ముత్యాలపల్లిలో టిడిపి నాయకులు బైకులతో నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిడి రాంబాబు, కొల్లాటి బాలకృష్ణ, పెద్దసింగ్ నాగేశ్వరరావు, కొల్లాటి ములస్వామి, నాగేశ్వరరావు సాయిబాబు, విజయకుమార్, వాటాల శ్రీను పాల్గొన్నారు.

నేత్రాలను సంరక్షించుకోవాలి

పెనుమంట్ర : నేత్ర సంరక్షణ అవసరమని పెనుమంట్రకు చెందిన ఎల్‌వి.ప్రసాద్ విజన్ టెక్నీషియన్ (విటి) ఏలేటి సంజయ్ అన్నారు. బ్రాహ్మణ చెరువు వద్ద ఎల్‌వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో జాతీయ దృష్టి దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులచే గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ కంటి చూపు మనిషికి అవసరమన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో విజన్ సెంటర్ ఫీల్డ్ వర్కర్ ఈతకోట విజయ, వార్డు సభ్యురాలు అనురాధ, స్థానిక పెద్దలు కూసంపూడి సుబ్బరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సూర్యచంద్రకుమార్ పాల్గొన్నారు.

'ఆరోగ్య సురక్ష'తో పేదలకు మెరుగైన వైద్యం

ప్రజాశక్తి - వీరవాసరం

ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఉద్దేశమని భీమవరం ఎఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు అన్నారు. మండలంలోని మత్స్యపురిలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని కోటిపల్లి బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ గొలగాని సత్యనారాయణ, వైసిపి మండల కన్వీనర్ కడలి ధర్మారావు, సహకార సంఘం ఛైర్మన్లు కురెళ్ల కాశీ, మానుకొండ ప్రదీప్‌కుమార్, వైసిపి నాయకులు గోడి షణ్ముఖరావు, నాగరాజు శ్రీనివాసరాజు, పోలిశెట్టి దాసు, ఎంపిడిఒ జ్యోతి, పంచాయితీ కార్యదర్శి భూసారపు శ్రీనివాసరావు, సర్పంచులు పాల్గొన్నారు.

పెనుమంట్ర : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి కర్రి వెంకటనారాయణరెడ్డి (వాసురెడ్డి) అన్నారు. మండలంలోని వెలగలవారిపాలెంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వాసురెడ్డి మాట్లాడుతూ కార్యక్రమం ఉద్దేశం పేదలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వెలగల సుగుణ, ఎఎంసి ఛైర్మన్ వెలగల వెంకటరమణ (మిస్సమ్మ), జెడ్‌పిటిసి సభ్యులు కర్రి గౌరీసుభాషిణి, ఎంపిటిసి సభ్యులు మాంద్రు శాంతకుమారి, ఎంపిడిఒ పి.పద్మజ పాల్గొన్నారు.

మొగల్తూరు : మండలంలోని పేరుపాలెం సౌత్‌లో సచివాలయ ఆవరణలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పాల్గొని మాట్లాడారు. అనంతరం అంగన్‌వాడీలు ఏర్పాటుచేసిన పౌష్టికాహార కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తిరుమని విజయలక్ష్మి, కడలి సోంబాబు, జెడ్‌పిటిసి సభ్యులు తిరుమణి బాపూజీ, వైస్ ఎంపిపి కైలా సుబ్బారావు పాల్గొన్నారు.

ఉండి : అన్నారు. ఉండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్, వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరాజు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉండి గ్రామ సర్పంచి కమతం సౌజన్య బెనర్జీ, ఉప సర్పంచి గొట్టుముక్కల కల్యాణ్ వర్మ, ఎంపిపి ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, ఎఎంసి ఛైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, పార్టీ మండల అధ్యక్షులు పెన్మత్స ఆంజనేయరాజు పాల్గొన్నారు.

భీమవరం రూరల్ : స్థానిక పిఎస్ఎం బాలికల హైస్కూలులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాడవాడల జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరాల్లో అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు చేయడంతో పాటుగా అవసరమైతే రోగి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ఉన్న కార్పొరేట్ ఆసుపత్రులకు సంబంధిత రోగిని తీసుకెళ్లి వారికి ఉచితంగా వైద్యం చేయించడానికి సిఎం జగన్ అన్ని విధాలా చర్యలు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, ఎఎంసి మాజీ ఛైర్మన్ తిరుమాని ఏడుకొండలు, జెడ్‌పిటిసి సభ్యులు కాండ్రేగుల నరసింహరావు, కామన నాగేశ్వరరావు, తోట భోగయ్య, మెంటే బలరాం, షేక్ రబ్బాని, కోడే యుగంధర్, నల్లం రాంబాబు, చెల్లబోయిన సూర్య ప్రకాష్, గాదిరాజు రామరాజు, కట్టా రవి, ములపర్తి స్వామి, గంటా సుందర్‌కుమార్, పాల పర్తి జోనా, ముల్లి నరసింహ మూర్తి, ముత్యాల రామారావు, కోళ్ల బాలకృష్ణ, మాదాసు రంగబాబు, భలే ఏసుబాబు, శేషాద్రి హరిబాబు పాల్గొన్నారు.

పాలకొల్లు : పాలకొల్లు బిఆర్ఎంవి మున్సిపల్ హైస్కూల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ప్రారంభించారు. శిబిరాన్ని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపీ, టిటిడి సభ్యులు మేకా శేషుబాబు, చెల్లెం ఆనందప్రకాష్, యడ్ల తాతాజీ, నడపన గోవిందరాజులు, చెన్ను విజయ్, గణపతి పర్యవేక్షించారు.

పాలకొల్లు రూరల్ : మండలంలోని గవరపేటలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వైసిపి పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపీ హాజరయ్యారు. అనంతరం గ్రామంలో జలజీవన్ మిషన్ పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డ్ మెంబర్ మేకా శేషుబాబు, యడ్ల తాతాజీ, జెడ్‌పిటిసి సభ్యులు నడపన గోవిందరాజు నాయుడు, మండల కన్వీనర్ మైకేల్ రాజు పాల్గొన్నారు.

ఆచంట : మండంలోని పెనుమంచిలిలో గ్రామ సర్పంచి గణేశుల శేషవాణి సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎఎంసి ఛైర్మన్ చిల్లే లావణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో లావణ్య మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడంతోపాటు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంపూర్ణ పౌష్టికాహారాన్ని పరిశీలించారు. ఎంపిడిఒ నరసింహ ప్రసాద్, వైద్యాధికారులు వర్మ, కిషోర్, శివరం జని, సత్యవతి, వేణు, పంచాయతీ కార్యదర్శి రాంబాబు పాల్గొన్నారు.

కావలెను

ప్రజాశక్తి దినపత్రికకు దిగువ కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఏలూరు కల్చరల్, ఏలూరు సిటీ, భీమవరం టౌన్, తాడేపల్లిగూడెం టౌన్, నరసాపురం అర్బన్, తణుకు టౌన్, నూజివీడు టౌన్

రూరల్ : జంగారెడ్డిగూడెం, చింతలపూడి, ఏలూరు, వేలేరుపాడు, కుక్కునూరు, కెఆర్.పురం ఐటిడిఎ, నరసాపురం, తాడేపల్లిగూడెం, కైకలూరు, దెందులూరు, పెదవేగి, పెదపాడు, నిడమర్రు, లింగపాలెం, అత్తిలి, ఇరగవరం, పెంటపాడు

విద్యార్హత: ఇంటర్
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

ఎడివిటి ఎగ్జిక్యూటివ్: నూజివీడు
మార్కెటింగ్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

ఇంటర్వ్యూ తేదీ:
14-10-23 శనివారం ఉదయం పది గంటలకు
ప్రదేశం: ప్రజాశక్తి కార్యాలయం, పవర్‌పేట, ఏలూరు

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్స్
సెల్: 9949366196, 8919170815, 9490099168

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

ఉద్యోగ అవకాశం

ఆఫీసు అసిస్టెంట్
ఏలూరు కేంద్రంగా పనిచేయుటకు కావలెను.

విద్యార్హత:
ఏదైనా డిగ్రీ/ఇంటర్ పూర్తిచేసి కంప్యూటర్‌పై అవగాహన కలిగి ఉండాలి.
అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.

ఆసక్తి గలవారు పూర్తి వివరాలతో బయోడేటాను మెయిల్ చేయండి
wgpraja@gmail.com

సంప్రదించాల్సిన నెంబర్లు 94900 99177, 94900 99186

భీమవరం పురపాలక సంఘం

ఆర్.ఓ.సి. నం. 12(1744533)/2019/డి.బి తేది.12-10-2023

భీమవరం పురపాలక సంఘ పట్టణ పరిధి పురపాలక సంఘములో షార్టు టెండరు నోటీసు నెం. 9(1-10)/BHI/జనరల్/NPS/2023-24/E1/E2 లోని జనరల్ ఫండ్స్ నుండి 10 పనులకు సంబంధించి రూ. 47.49 లక్షలకు గాను ఇ-ప్రొక్యూరుమెంటు ద్వారా టెండర్లు జి.వో.ఎమ్.ఎస్. నెం.94 లేక దానిపై ఇతర అనుబంధ జి.వోల ప్రకారం రిజిష్టరు కాంట్రాక్టర్ల నుండి కోరబడుచున్నవి. మిగిలిన వివరములు ఇ-ప్రొక్యూరుమెంటు మార్కెట్టు www.tender.apeprocurement.gov.in లేదా కమిషనరు, భీమవరం పురపాలక సంఘం, ప॥గో॥జిల్లా (సెల్: 9849906540, 9849906543) వారిని సంప్రదించగలరు.

సం/- **కమిషనరు**
భీమవరం పురపాలక సంఘం

CHANGE OF NAME

I BANDARU LALITHA KUMARI W/O KATAKAMSETTI JITHENDRA, D.NO 1-93, KATAKAMSETTI VARI STREET, LB CHERLA POST, NARASAPURAM (M), W.G.DT.AP, I HAVE CHANGED MY NAME FROM KATAKAMSETTI LALITHA KUMARI (OLD NAME) TO BANDARU LALITHA KUMARI (NEW NAME) HENCE AFTER ALL MY DOCUMENTS AND CORRESPONDENCE WILL BE CONTINUE WITH MY NEW NAME BANDARU LALITHA KUMARI

వేలం ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, నూజివీడులో
ఇ.పి. 13/2017 ఇన్
ఓ.యస్. నెం. 925/2015

బిట్వీన్:
పుట్టా సురేంద్రబాబు -డి. హెచ్. ఆర్.
మరియు
రుద్రరాజు సీతారామాంజనేయరాజు -జె. డి. ఆర్

కృష్ణా జిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా, నూజివీడు మండలం, రావిచర్ల గ్రామపంచాయితీ, రావిచర్ల గ్రామ ఆర్.యస్. నెం. 294/1 దాఖలా య. 1-62 సెంట్లులలో అనిర్ధిష్టపు సగ భాగమును పై తెలిపిన జె.డి.ఆర్. యొక్క సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములలో వుండి ఈ డిక్రీ బాకీ క్రింద జప్తు ఛార్జి కాబడి, వేలం కావలసియున్న ఆస్తికి హద్దులు.
తూర్పు: గారపాటి నాగేశ్వరరావు గారి ఆస్తి.
దక్షిణం: మరీదు రామశాస్త్రులు గారి ఆస్తి.
పడమర: బెజవాడ శ్రీనివాసరావు గారి ఆస్తి.
ఉత్తరం: రోడ్డు.
డి. హెచ్. ఆర్. విలువ: రూ. 8,00,000/-
అమీనా విలువ: రూ. 15,00,000/-

పైన తెలిపిన ఆస్తిని శ్రీ కోర్టు వారు ది. 30-10-2023 తేదీన ఉదయం 10.30 ని॥లకు బహిరంగ వేలం వేయుదురు. కావున కావాల్సినవారు పాడుకొనవచ్చును.
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
యమ్.రమేష్
డి. హెచ్. ఆర్. తరపు న్యాయవాదులు
నూజివీడు, సెల్: 9440257636

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఏలూరు, వెస్ట్ గోదావరి
ఇ.పి. నెం. 14/2023 ఇన్
ఒ.ఎస్. నెం. 29/2022

బిట్వీన్:
పెంట సంజీవరావు -డిక్రీ హోల్డరు
మరియు
1. నల్ల సన్యాసిరావు (డైడ్)
2. నల్ల రవి వర్మ
3. నల్ల విజయ్ వర్మ -జెడిఆర్స్ నెం. 1 టు 3

టు:
1. నల్ల రవి వర్మ, తండ్రి: (లేటు) సన్యాసిరావు, హిందూ, వయస్సు 25 సం॥లు, ప్రైవేటు ఉద్యోగము, నివాసము: డోర్ నెం. 2-9, వడ్డిగూడెం రోడ్, వినాయకుడి గుడి వద్ద, సత్యవోలు గ్రామము, పెదపాడు మండలం, వెస్ట్ గోదావరి జిల్లా, సెల్: 9182882084. -జెడిఆర్ నెం.2
2. నల్ల విజయ్ వర్మ, తండ్రి: (లేటు) సన్యాసిరావు, హిందూ, వయస్సు 25 సం॥లు, ప్రైవేటు ఉద్యోగము, నివాసము: డోర్ నెం. 2-9, వడ్డిగూడెం రోడ్, వినాయకుడి గుడి వద్ద, సత్యవోలు గ్రామము, పెదపాడు మండలం, వెస్ట్ గోదావరి జిల్లా, సెల్: 6300171979. -జెడిఆర్ నెం.3

పై తెలిపిన దావా అమలు పిటీషనులో మీరు జెడిఆర్ నెం. 1కు జెడిఆర్స్ నెం. 2 & 3 వారలై ఉన్నారు. అందు మీ హాజరు నిమిత్తము **ది. 6-11-2023న ఉదయం 10.30 ని॥లకు** మీరు కోర్టు వారి ఎదుట మీ ప్రతివాదనకు సంబంధించిన యావత్తు దస్తావేజులతో సహా హాజరు కావలసినదిగా, లేనిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఏలూరు **షేక్ బాజి,** అడ్వకేట్
ది.12-10-23 ఏలూరు, సెల్:8341139575

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A.No. 43/2020 in E.P.No. /2020 in F.D.I.A.No. 1676/2012 in O.S.No. 203/2003

పిటీషనరు:
అల్లూరి సీతమ్మ
రెస్పాండెంట్లు:
1) అల్లూరి గనెమ్మ (డైడ్)
2) అల్లూరి సత్యనారాయణరాజు (డైడ్)
3) అల్లూరి సుబ్బలక్ష్మి వగైరా

పై నెంబరు ఇ.ఎ.నెం. 43/2020 పిటీషనులో, రెస్పాండెంట్లు 9) యిందుకూరి వెంకట సుబ్బరాజు, తండ్రి: సత్యనారాయణ రాజు, అర్ధవరం, గణపవరం మండలం, TPG PJCJC, 13) చేకూరి వెంకట రామకృష్ణంరాజు, 14) చేకూరి మురళి కృష్ణంరాజు, తండ్రి: వెంకట రామకృష్ణంరాజు, మొగలు చెట్టు సెంటర్ దగ్గర, పాలకోడేరు, పాలకోడేరు మండలం, భీమవరం PJCJC అను వారికి నోటీసులు కోర్టు ద్వారాన్ను, రిజిష్టరు పోస్టు ద్వారాను అమలు జరగనందున Substituted సర్వీసు ద్వారా అమలు జరుపుటకు గాను **ది.09-11-2023వ సం॥రం తేదీకి వాయిదా వేసినారు. కావున 9, 13, 14 రెస్పాండెంట్లు సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టులో హాజరు అయ్యి ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల 9, 13, 14 రెస్పాండెంట్లు పరోక్షమందు పై పిటీషను తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
కాళ్ళకూరి కుసుమ హరనాథ్
అడ్వకేట్, తాడేపల్లిగూడెం.
సెల్: 99639 54564

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A.No. 44/2020 in E.P.No. /2020 in F.D.I.A.No. 1676/2012 in O.S.No. 203/2003

పిటీషనరు:
చేకూరి రామకృష్ణ
రెస్పాండెంట్లు:
1) అల్లూరి సీతమ్మ వగైరా

పై నెంబరు ఇ.ఎ.నెం. 44/2020 పిటీషనులో, రెస్పాండెంట్లు 10) యిందుకూరి వెంకట సుబ్బరాజు, తండ్రి: సత్యనారాయణ రాజు, అర్ధవరం, గణపవరం మండలం, TPG PJCJC, 13) చేకూరి వెంకట రామకృష్ణంరాజు, 14) చేకూరి మురళి కృష్ణంరాజు, తండ్రి: వెంకట రామకృష్ణంరాజు, మొగలు చెట్టు సెంటర్ దగ్గర, పాలకోడేరు, పాలకోడేరు మండలం, భీమవరం PJCJC అను వారికి నోటీసులు కోర్టు ద్వారాన్ను, రిజిష్టరు పోస్టు ద్వారాను అమలు జరగనందున Substituted సర్వీసు ద్వారా అమలు జరుపుటకు గాను **ది.09-11-2023వ సం॥రం తేదీకి వాయిదా వేసినారు. కావున 10, 13, 14 రెస్పాండెంట్లు సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టులో హాజరు అయ్యి ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల 10, 13, 14 రెస్పాండెంట్లు పరోక్షమందు పై పిటీషను తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
దాసరి ఏకాంత్
అడ్వకేట్, తాడేపల్లిగూడెం.
సెల్: 98857 73399

డాక్యుమెంట్లు పోయినవి

నా క్లయింటు ఏలూరు నగరం, కొత్తపేట, కాపురస్తుడు **కీర్తి వెంకటేశ్వరరావు గారి కుమారుడు కీర్తి శ్రీనివాసరావు అనే శ్రీనివాస సత్యనారాయణ** నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయునది..,

ది.09-10-2023వ తేదీన నా క్లయింటు తన యొక్క డాక్యుమెంట్లు అనగా 1) నా క్లయింటు పేర వారి తల్లి గారు అయిన కీర్తి మహాలక్ష్మి గారు ది.04-11-1995వ తేదీన దఖలు పరచి ఏలూరు రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేయించిన దస్తావేజు నెం. 7337/1995 2) నా క్లయింటు తండ్రి గారైన కీర్తి వెంకటేశ్వరరావు గారు పచ్చిపులుసు అప్పల నరశింహారావు గారి దగ్గర ది.15-06-1982వ తేదీన క్రియం పొంది, ఏలూరు రిజిస్టారు వారి ఆఫీలులో రిజిష్టరు అయిన దస్తావేజు నెం. 4561/1982 మరియు కొన్ని ఇతర పేపరులను జిరాక్సు తీయించు నిమిత్తం చేతి సంచిలో పెట్టుకొని తన స్కూటర్ పై జిరాక్సు తీయించు నిమిత్తం ఆర్.ఆర్.పేటలోని ప్రభావతి హాస్పటల్ రోడ్డులో ఉన్న జిరాక్సు షాపు వద్దకు వెళ్ళి చూడగా తన స్కూటర్‌కి తగిలించిన దస్తావేజులు ఉంచిన సంచి కనిపించ లేదనియున్నూ, వెంటనే వచ్చిన దారిలో వెళ్ళి వాకబు చేయగా, ఎవ్వరూ చూడలేదు అని చెప్పియున్నారని తెలియపరిచినారు. సదరు డాక్యుమెంట్లు కలిగిన సంచి ఎవ్వరికైనానూ దొరికిన ఎడల నా ఈ క్రింది అడ్రసుకు తెలియపరచవలసిందిగా విజ్ఞప్తి చేయుచున్నాను.

ఆచంట వెంకటేశ్వరరావు
ఏలూరు, అడ్వకేట్, ఆర్.ఆర్. పేట,
12-10-23. ఏలూరు. సెల్: 94401 86699